



DD9 వార్త
తెలుగు దినపత్రిక

## బాన్సువాడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై విస్తృత సమీక్ష




సంపుటి : 02 సంచిక : 234 హైదరాబాద్, ఏప్రిల్, మంగళవారం 14, 2026 పేజీలు : 06 వెల : 3.00

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ లేదు

**ప్రైవేటీకరణపై వదంతులకు తెరదించిన ప్రభుత్వం**

**ఉద్యోగ సంఘాలతో డిప్యూటీ సీఎం భట్టి కీలక సమావేశం**
**రికార్డు సరఫరాతో తెలంగాణ కొత్త మైలురాయి**
**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ**
**విద్యుత్ సంస్థల బలోపేతంపై దృష్టి**
**ఒక్కరోజులో రికార్డు స్థాయి విద్యుత్ సరఫరా**
**గరిష్ట డిమాండ్‌ను విజయవంతంగా ఎదుర్కొన్న రాష్ట్రం**
**భవిష్యత్ అవసరాలకు సిద్ధమవుతున్న విద్యుత్ వ్యవస్థ**
**వేసవి డిమాండ్‌కు ముందస్తు ప్రణాళికలు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణలో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తారనే ప్రచారం పూర్తిగా అసత్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో వస్తున్న వదంతులను ఖండిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అలాంటి ఆలోచనలో లేదని స్పష్టం చేశారు. విద్యుత్ రంగం ప్రజల అవసరాలకు సంబంధించిన కీలక రంగమని, దీన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ అంశంపై స్పష్టత ..మిగతా 2లో



## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

**వచ్చే వారం తీవ్ర వడగాల్పులు**
**రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
**వాతావరణ శాఖ నుంచి కీలక హెచ్చరిక**
**ఉత్తర, తూర్పు జిల్లాల్లో ఎండల తీవ్రత అధికం**
**45 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రతలు**
**మధ్యాహ్నం బయటకు రావొద్దని సూచనలు**
**హైదరాబాద్‌లోనూ పెరుగుతున్న ఉక్కపోత**
**హీట్ ఇండెక్స్ పెరిగి ఆరోగ్య సమస్యల ముప్పు**
**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచనలు**




# హైబ్రీడ్ మోడల్‌తో డీలిమిటేషన్!

**చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే భయం**
**దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలు దెబ్బతింటాయని హెచ్చరిక**
**పాత లెక్కలపై అమలు చేయడం పై అభ్యంతరం**
**రాజకీయ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనం ముఖ్యం**
**చిన్న రాష్ట్రాల ప్రాధాన్యత తగ్గే ప్రమాదం**
**6 నెలల్లో అమలు చేయాలని డిమాండ్**
**ఆలస్యం అంగీకారయోగ్యం కాదని వ్యాఖ్య**
**పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్**
**మహిళల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్**
**స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకువచ్చింది రాజీవ్ గాంధీ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
దేశంలో నియోజకవర్గాల సీట్ల పెంపు, పునర్విభజన ప్రక్రియ జీఎస్‌డీపీ ఆధారిత హైబ్రీడ్ మోడల్‌లో జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. "చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయడానికి సంపూర్ణ మద్దతునిస్తాం. కానీ లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపునకు కేంద్రం ప్రకటించిన ప్రాతిపదిక దేశంలోని ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరం పెంచడమే కాకుండా దేశానికి ప్రమాదకరంగా మారుతుంది.." అని హెచ్చరించారు. అందుకు ప్రతిగా ముఖ్యమంత్రి GSDP ఆధారిత హైబ్రీడ్ మోడల్‌ను ప్రతిపాదించారు. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల్లో పెంచాలనుకుంటున్న 50 శాతం అంటే 272 స్థానాల్లో 136 సీట్లను ప్రొరేటా ప్రకారం, మిగిలిన 136 సీట్లను జాతీయ ..మిగతా 2లో




# కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసులు

**సోషల్ మీడియాలో ఆరోపణలపై వివాదం**
**కేసీఆర్‌కు నోటీసులు పంపిన సీతక్క**
**అంగన్వాడీ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు**
**స్కామ్ ఆరోపణలను ఖండించిన మంత్రి**
**టెండర్ ప్రక్రియపై స్పష్టత ఇచ్చిన ప్రభుత్వం**
**48 గంటల్లో పోస్టులు తొలగించాలని డిమాండ్**
**క్షమాపణలు చెప్పాలని హెచ్చరిక**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన మొబైల్ ఫోన్ల కొనుగోలుపై వచ్చిన ఆరోపణలు ఇప్పుడు లీగల్ నోటీసుల వరకు వెళ్లాయి. ఈ వ్యవహారంలో మంత్రి సీతక్క బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు నేరుగా నోటీసులు పంపడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. సోషల్ మీడియాలో ..మిగతా 2లో



# మహిళా రిజర్వేషన్ బిల్లుతో కొత్త చరిత్ర

నారీ శక్తికి అంకితం చేస్తున్న నిర్ణయం
మహిళా రిజర్వేషన్‌పై ప్రధాని కీలక వ్యాఖ్యలు
నారీ శక్తి వందన్ సమ్మేళనంలో ప్రత్యేక ప్రసంగం
21వ శతాబ్దపు అతిపెద్ద నిర్ణయమన్న అభివర్ణన
నాలుగు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు
అన్ని పార్టీల సహకారం కోరిన కేంద్రం
పార్లమెంటులో త్వరలో సమగ్ర చర్చ
వెంటనే అమలు చేయాలన్న ప్రతిపక్ష డిమాండ్
మహిళా సాధికారతకు కొత్త దిశ

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**
దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలనే నిర్ణయం చారిత్రాత్మకమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన నారీ శక్తి వందన్ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచే ఈ నిర్ణయం 21వ శతాబ్దంలో అత్యంత కీలకమైన సంస్కరణలలో ..మిగతా 2లో



# ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?



**సంగారెడ్డి, (డిడి9 వార్త):**
పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని ..మిగతా 3లో

**కోటా పూర్తయ్యిందని కొనుగోళ్లు నిలిపివేత**
**అధికారులను నిలదీసిన హరీశ్ రావు**
**రైతులకు న్యాయం జరగడం లేదని విమర్శ**
**రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపణ**
**ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనల్లో బిజీ**
**భూమిపై పరిస్థితులు తెలియవని వ్యాఖ్య**
**రైతుల పట్ల అన్యాయం జరుగుతోంది**
**వ్యవస్థలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి**
**వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**ఎందుకు కొనుగోళ్లు నిలిచిపోయాయి?**
**కోటా వ్యవస్థలో లోపాలున్నాయా?**
**రైతులకు సరైన భరోసా ఉందా?**
**కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు**

## ఇరాన్‌పై ట్రంప్ కఠిన హెచ్చరికలు


**హర్మూజ్ జలసంధి దిగ్బంధం**
**మరింత పెరుగుతున్న ఉద్రిక్తతలు**
**ఫలించని ఇస్లామాబాద్ చర్చలు**
**ఇరాన్‌పై ట్రంప్ నిర్లక్ష్య వ్యాఖ్యలు**
**సైనికంగా బలహీనపడిందని విమర్శ**
**హర్మూజ్ జలసంధిపై పెరిగిన వివాదం**
**అణ్వాయుధాలపై కఠిన హెచ్చరిక**
**జలసంధి దిగ్బంధంపై అమెరికా నిర్ణయం**
**చమురు రవాణాపై కొత్త ఆంక్షలు**
**భవిష్యత్తులో మరింత కఠిన చర్యల సంకేతాలు**




## బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు..

**ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందన**
**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ లేదని ధీమా**
**ప్రజల మద్దతు తమకే ఉంటుందని విశ్వాసం**
**రాజకీయ కార్యక్రమాలను గౌరవిస్తామని స్పష్టం**
**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

02



# కాళేశ్వరం పునరుద్ధరణకు అడుగులు

**బ్యారేజీల మరమ్మతులకు ప్రత్యేక కమిటీ**
**పథక పునరుద్ధరణపై ప్రభుత్వ దృష్టి**
**స్టీరింగ్ కమిటీ ఏర్పాటు నిర్ణయం**
**మేడిగడ్డను త్వరగా వినియోగంలోకి తేవాలన్న లక్ష్యం**
**అన్నారం, సుందిళ్ల పనులపై ప్రత్యేక పర్యవేక్షణ**
**డిజైన్ లోపాలపై అధికారుల సమీక్ష**
**45 రోజుల పాటు నిరంతర పరీక్షలు**
**సీడబ్ల్యూపీఆర్ఎస్ ఆధ్వర్యంలో సాంకేతిక పరిశీలనలు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణలో అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టులలో ఒకటైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని తిరిగి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో బ్యారేజీల పునరుద్ధరణ ..మిగతా 3లో

# భారత్ మద్దతుకు ఇరాన్ కృతజ్ఞతలు

**ఖమేనీ స్మరణ సభలో కీలక వ్యాఖ్యలు**
**భారత్‌తో స్నేహంపై ఇరాన్ ప్రశంసలు**
**ఖమేనీకి నివాళులర్పించిన ఢిల్లీ సభ**
**'అమరవీరుడు'గా ఖమేనీని కొనియాడిన ప్రతినిధి**
**హోర్ముజ్ జలసంధిపై స్పష్టత ఇచ్చిన ఇరాన్**
**ట్రంప్ హెచ్చరికలను తిరస్కరించిన ఇలాహి**
**అమెరికానే సమస్యలకు కారణమన్న ఆరోపణ**
**ఖమేనీ మరణం తర్వాత పెరిగిన ఉద్రిక్తతలు**
**ఇరాన్‌తో భారత్ వ్యూహాత్మక సంబంధాల ప్రాముఖ్యత**



**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**
యుద్ధ సమయంలో భారత్ ప్రభుత్వం మరియు భారత ప్రజలు తమకు అండగా నిలిచారని ఇరాన్ మరోసారి స్పష్టం చేసింది. భారత్ చూపిన సహానుభూతి, మద్దతు తమకు ఎంతో ధైర్యం ఇచ్చిందని తెలిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ మరణించి 40 రోజులు పూర్తైన సందర్భంగా ఢిల్లీలో ..మిగతా 3లో



# హైబ్రీడ్ మోడల్‌తో డీలిమిటేషన్!

**మొదటిపేజీ తరువాయి**

స్థూల ఉత్పత్తి ప్రాతిపదికన విభజించి అత్యధిక శాతం అందిస్తున్న రాష్ట్రాలకు ప్రాధాన్యతనివ్వాలని ప్రతిపాదించారు. "ఈ నెల 16 నుంచి నిర్వహించే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లతో పాటు నియోజకవర్గాల పెంపు బిల్లును హడావిడిగా ఆమోదించాలని ప్రయత్నిస్తున్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల సంఖ్య పెంపు పునర్విభజన రెండింటినీ ఒకటిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు వేర్వేరు అంశాలు. ఒక దానికి ఇంకొకటి సంబంధం లేదు. రెండూ వేటికవే చాలా ప్రాధాన్యత కలిగిన అంశాలు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు" అని స్పష్టం చేశారు. "కానీ ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ఏకపక్షంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో ప్రస్తుతం ఉన్న సీట్లకు దామాషా ప్రకారం 50 శాతం లెక్కన నియోజకవర్గాల సంఖ్యను పెంచితే దక్షిణాది రాష్ట్రాలు వివక్షకు గురవుతాయి. ఈ ప్రక్రియ వల్ల దేశంలో అనవసరమైన గందరగోళం ఏర్పడుతుంది. కొన్ని చిన్న రాష్ట్రాల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.

**ప్రజలకు నష్టం...**

"ప్రస్తుతం తీసుకున్న నిర్ణయానికి ఎలాంటి ప్రాతిపదిక తీసుకోలేదు. నియోజకవర్గాల పెంపుపై ముందుగా విధివిధానాలు ఖరారు చేయాలి. అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. రాష్ట్రాల శాసనసభల అభిప్రాయాలను తెలుసుకోవాలి. ఈ అంశంపై నిపుణుల కమిటీని నియమించాలి. నిపుణుల కమిటీ నివేదికపై పార్లమెంట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి" అని సూచించారు. "నియోజకవర్గాల పెంపు, డీలిమిటేషన్ ప్రక్రియ దేశ ప్రజలకు సంబంధించిన అంశం. దేశ భవిష్యత్తు ముడిపడి ఉన్న అంశం. ఈ విషయాల్లో కేంద్ర ప్రభుత్వ హడావిడి నిర్ణయం వల్ల ప్రజలకు నష్టం జరుగుతుంది. మహిళలకు రిజర్వేషన్ల విషయంలో మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. నూటికి నూరు శాతం సంపూర్ణంగా మద్దతునిస్తున్నాం. 2023 లోనే ఈ బిల్లు ముందుకొచ్చినప్పుడు సంపూర్ణంగా మద్దతునిచ్చాం. 2026 లో చేపట్టే జనాభా లెక్కల తర్వాత అన్న చిన్న అడ్డంకిని అప్పుడే సవరించి, 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసి ఉంటే ఆ తర్వాత జరిగిన అనేక ఎన్నికల్లో ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో మహిళలకు అవకాశాలు దక్కి ఉండేవి. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందినప్పుడు ఆ తర్వాత జరిగే జనాభా లెక్కల అనంతరం అమలులోకి వస్తుందని, ఇప్పుడు అలా కాకుండా ముందే చేయాలనుకుంటే అభ్యంతరం లేదు.

**అసమానతలు, వివక్ష పెంచే కుట్ర...**

కానీ అదేదో 2024 ఎన్నికల్లోనే అమలు చేసి ఉంటే 543 లోక్‌సభ స్థానాల్లో 33 శాతం (181 మంది మహిళా ఎంపీలు) ఎంపిక కావడానికి అవకాశం ఉండె. ఆ తర్వాత పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. వాటిల్లోనూ మహిళా ప్రతినిధులు ఎంపిక య్యేవారు" అని ముఖ్యమంత్రి విశ్లేషించారు. "ఒకవైపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. 2028 నాటికి ఈ ప్రక్రియ అంతా పూర్తవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న జనాభా లెక్కలు ప్రక్రియను పక్కన పెట్టి, మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పెంపు రెండింటినీ కలిపి ఒక గాటన కట్టి తెరమీదకు తేవడం సరైంది కాదు. మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పునర్విభజన కూడా కలిపారు. ఈ పరిణామాలు దేశంలో రాజకీయ అసమానతలు, వివక్ష పెంచుతుంది. దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలపై దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు లేఖలు రాస్తాం" అని చెప్పారు. "జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్య నిర్ణయం అంగీకరించబోమని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తీర్మానించాం. దాంతో ఇంకో రూపంలో దామాషా ప్రకారం 50 శాతం పెంచుతామని ముందుకు తెచ్చారు. తాజా ప్రతిపాదనల మేరకు 20 స్థానాలున్న కేరళంలో 50 శాతం పెంచితే ఆ రాష్ట్ర స్థానాలు 60 కి చేరుతాయి. అదే ఉత్తరప్రదేశ్ 80 స్థానాలు 120కి చేరుతాయి. రెండింటి మధ్య అంతరం 90 స్థానాలవుతాయి. 50 శాతం పెంచడం వల్ల తెలంగాణకు యూపీకి మధ్య ఇప్పుడున్న వ్యత్యాసంకన్నా ఎక్కువగా 94 సీట్ల అంతరం పెరుగుతుంది. 413 సీట్లున్న ఉత్తరాదిలో 50 శాతం సీట్లు పెంచడం వల్ల 621 కి పెరుగుతాయి. అంటే దక్షిణాదికి ఉత్తరాదికి మధ్య సీట్ల అంతరం 412 నుంచి 620 కి పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాలకు తీరని విఘాతం. చిన్న రాష్ట్రాలు రాజకీయంగా ద్వితీయశ్రేణి రాష్ట్రాలుగా మిగిలిపోతాయి.

**బలహీనుడికి, బలవంతుడికి మధ్య ఒప్పందాలు జరగవు...**

ఈ పరిణామాలు దేశ మనుగడకు మంచిది కాదు. ఇది రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదు. దేశ ప్రజలకు సంబంధించిన అంశం. దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక రాజధానులుగా, ఉత్తరాధి రాష్ట్రాలు రాజకీయ రాజధానులుగా మారకూడదు" అని అన్నారు. "దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదాయం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. అలాంటప్పుడు మమ్మల్ని ఎలా శిక్షిస్తారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 50 శాతం రిజర్వేషన్లు మించకూడదు. 50 శాతం మెరిట్ ప్రాతిపదికన ఇస్తున్నాం. పన్నులు కట్టడం, సలామ్ చేయడమన్న విధానాలకు వ్యతిరేకం" అని స్పష్టం చేశారు. "ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరగలేదు. వంద శాతం జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు. ఆయా ప్రాంతాల ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారు" అని గుర్తుచేశారు. "రాజకీయంగా నంబర్ లేనప్పుడు చిన్న రాష్ట్రాలతో మాట్లాడే వారే ఉండరు. బలహీనుడికి, బలవంతుడికి మధ్య ఒప్పందాలు జరగవు. ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలి పోవలసి వస్తుంది. సీట్లు పెంచాలనుకుంటే ఏ ప్రాతిపదికన, ఎన్ని పెంచాలన్నది అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. గతంలో జనాభా లెక్కల ప్రకారం 543 స్థానాలు చేశారు. దానిపై బ్లాంకెట్ గా 50 శాతం పెంచుతామని చెప్పడం సరికాదు. దీర్ఘకాలంలో సమస్యగా విపత్తుగా మారుతుంది" అని హెచ్చరించారు.

**ఏకాభిప్రాయానికి రండి...**

"హైబ్రీడ్ మాడల్‌లో 136 సీట్లు ప్రొరేటా ప్రకారం ఇవ్వండి. ఇంకో 50 శాతం సీట్లు దేశం స్థూల ఆర్థిక ఉత్పత్తి ప్రాతిపదికన ఇవ్వాలని ఒక ప్రతిపాదన చేస్తున్నాం. దానిపై చర్చించి నిర్ణయం తీసుకోండి. దేశ అభివృద్ధికి ఆర్థిక వనరులను సమకూర్చుతున్న అత్యధిక భాగస్వామ్యం కలిగిన రాష్ట్రాల ప్రాతిపదికన ఇవ్వాలని కోరుతున్నాం" అని చెప్పారు. "50 శాతం దామాషా ప్రకారం, మిగతా 50 శాతం GSDP ప్రాతిపదికన ఇవ్వండి. ఏకాభిప్రాయానికి రండి. మొదట మహిళా రిజర్వేషన్లను ఆమోదించండి. నియోజకవర్గాలను పెంచడానికి నిపుణుల కమిటీని నియమించండి. నివేదికను సభల్లో చర్చకు పెట్టండి. రాష్ట్రాల అసెంబ్లీల అభిప్రాయాలను తెలుసుకోండి. జనగణన కోసం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నందున అవి పూర్తయ్యే లోగా అందరి అభిప్రాయాలు తీసుకుని నియోజకవర్గాల పెంపు, పునర్విభజన ప్రాతిపదికను నిర్ణయించండి. 2028 నాటికి ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుంది. అనవసరమైన గందరగోళానికి తెరలేపొద్దు" అని ముఖ్యమంత్రి సవివరంగా చెప్పారు.

# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ లేదు

**మొదటిపేజీ తరువాయి**

ఇవ్వడానికి విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు తమ అనుమానాలను వివరంగా వ్యక్తం చేశారు. వాటికి ఉప ముఖ్యమంత్రి సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ అధికారులతో కూడిన ఈ కమిటీ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి తక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, సంస్థల అభివృద్ధి రెండూ సమానంగా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణల ఫలితంగా ఏర్పడిన సంస్థలను మరింత బలంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్ రంగంలో ఉన్న ఇంజనీర్లు, ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సహకారంతోనే సేవలను మెరుగుపరచవచ్చని చెప్పారు. వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు 1912 సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా, తెలంగాణ విద్యుత్ రంగం మరో కీలక మైలురాయిని చేరుకుంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఒకే రోజులో అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి కొత్త రికార్డు సృష్టించింది. మార్చి 13, 2026న నమోదైన ఈ గణాంకం రాష్ట్ర విద్యుత్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది. గత ఏడాది నమోదైన రికార్డును అధిగమించడం ద్వారా రాష్ట్ర విద్యుత్ సంస్థల సామర్థ్యం మరోసారి నిరూపితమైంది.

అదే రోజున రాష్ట్రం గరిష్టంగా 18,228 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్‌ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన గరిష్ట స్థాయిని మించి ఉండటం విశేషం. ఉష్ణోగ్రతలు పెరగడం, వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ వినియోగం పెరిగినప్పటికీ, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించడం విద్యుత్ సంస్థల సమన్వయానికి నిదర్శనంగా నిలిచింది.భవిష్యత్తులో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. రోజుకు 350 మిలియన్ యూనిట్లకు పైగా అవసరాన్ని, సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్‌ను ఎదుర్కొనేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బలమైన గ్రిడ్ వ్యవస్థ, సమర్థవంతమైన ప్రణాళికతో ఈ లక్ష్యాలను సాధించగలమని విశ్వాసం వ్యక్తం చేశారు.



ఈ అధిక డిమాండ్ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించినందుకు విద్యుత్ సంస్థల సిబ్బందిని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వారి కృషి వల్లే ఈ రికార్డులు సాధ్యమయ్యాయని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించాలని సూచించారు.రాబోయే వేసవిలో విద్యుత్ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవకాశమున్నందున విద్యుత్ అవసరం కూడా పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గృహ, పారిశ్రామిక, వాణిజ్య వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

వేసవి కాలంలో విద్యుత్ అంతరాయాలు లేకుండా చూసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, అవసరమైన నిల్వలు సిద్ధంగా ఉంచడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధికి తోడ్పడవచ్చని తెలిపారు. తెలంగాణలో విద్యుత్ రంగం ఒకవైపు వదంతులను ఎదుర్కొంటూనే, మరోవైపు రికార్డు స్థాయి పనితీరుతో ముందుకు సాగుతోంది. ప్రభుత్వ స్పష్టత, సిబ్బంది కృషి, సమర్థవంతమైన ప్రణాళికలతో రాష్ట్రం విద్యుత్ రంగంలో మరింత పురోగతి సాధించే దిశగా అడుగులు వేస్తోంది.

# కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

జరుగుతున్న ప్రచారం కారణంగా తన ప్రతిష్టకు నష్టం కలుగుతోందని సీతక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వేదికల ద్వారా మంత్రి సీతక్కపై తీవ్రమైన ఆరోపణలు చేస్తోంది. ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేసిన మొబైల్ ఫోన్ల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి పలు పోస్టులు కూడా వైరల్ అయ్యాయి. దీంతో ఈ అంశం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది.ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క తీవ్రంగా స్పందించారు. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అబద్ధమని, ఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అవసరమైతే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోనని కూడా తెలిపారు.

ఈ వ్యవహారంలో భాగంగా సీతక్క తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ ద్వారా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కేసీఆర్‌కు లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసుల్లో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు. ఈ ప్రచారానికి బాధ్యత వహించాల్సింది బీఆర్ఎస్ పార్టీ నాయకత్వమేనని సీతక్క పేర్కొన్నారు.అంగన్వాడీ ఫోన్ల కొనుగోలు పూర్తిగా పారదర్శకంగా జరిగిందని మంత్రి వివరించారు. తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ టెండర్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో తనకు వ్యక్తిగతంగా ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ. 44 కోట్లు మాత్రమే ఉండగా, అందులో రూ. 30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం అసంబద్ధమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారం తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని సీతక్క ఆరోపించారు. ఇది రాజకీయంగా ప్రేరేపిత చర్యగా కనిపిస్తోందని అన్నారు. తనపై వ్యక్తిగత దాడులు చేయడం ఆపాలని, నిజం బయటపడేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.లీగల్ నోటీసులో భాగంగా బీఆర్ఎస్ సోషల్ మీడియాలో ఉన్న పోస్టులను 48 గంటల్లో తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ స్వయంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ గడువులోగా స్పందన రాకపోతే సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇక ఈ పరిణామాలపై బీఆర్ఎస్ పార్టీ ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కేసీఆర్ ఈ నోటీసులకు స్పందిస్తారా? సోషల్ మీడియా పోస్టులను తొలగించాలని ఆదేశిస్తారా? లేక మరింతగా ఈ అంశాన్ని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తారా? అన్నది చూడాల్సి ఉంది.ఈ వివాదం రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు పెరిగే అవకాశం ఉంది. ఈ వివాదం ఎటువైపు మలుపుతీసుకుంటుందో అన్నది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.


# మహిళా రిజర్వేషన్ బిల్లుతో కొత్త చరిత్ర

**మొదటిపేజీ తరువాయి**

నారీ శక్తికి అంకితం చేస్తున్న ని ఒకటిగా నిలుస్తుందని చెప్పారు. ఈ చట్టాన్ని దేశంలోని మహిళలకు అంకితం చేస్తున్నామని ప్రకటించారు.

ప్రస్తుత కాలంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా, సమాన అవకాశాలు కల్పించే దిశగా ఈ నిర్ణయం తీసుకుంటున్నామని మోదీ వివరించారు. సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా, పాలనలో కూడా ప్రతిఫలించాలని ఆయన పేర్కొన్నారు. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.మహిళా రిజర్వేషన్ అంశం దాదాపు నాలుగు దశాబ్దాలుగా చర్చకు వస్తున్న విషయమని ప్రధాని గుర్తు చేశారు. గతంలో వివిధ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఈ దిశగా ప్రయత్నాలు చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. ఇప్పుడు ఆ నిరీక్షణకు ముగింపు పలికే సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ బిల్లును పార్లమెంట్ ద్వారా ఆమోదించి, భవిష్యత్తులో అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడంపై అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఇది రాజకీయాలకు అతీతమైన అంశమని, దేశాభివృద్ధికి అవసరమైన నిర్ణయమని చెప్పారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరగనుందని వెల్లడించారు. ప్రతి పార్టీ కూడా ఈ చర్చలో పాల్గొని మహిళల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.ఇక ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజనతో దీనిని అనుసంధానం చేయకుండా వెంటనే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో ఈ బిల్లును పూర్తిగా స్వాగతిస్తున్నామని తెలిపారు.



పార్లమెంటు కొత్త చరిత్ర సృష్టించబోతోందని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. 21వ శతాబ్దం మహిళలదేనని, వారి పాత్ర అన్ని రంగాల్లో పెరుగుతోందని చెప్పారు. ఆర్థిక రంగం నుంచి రాజకీయాల వరకు మహిళలు కీలక స్థానాలు అధిరోహిస్తున్నారని తెలిపారు. దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని మోదీ గుర్తు చేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా గ్రామీణ స్థాయిలో నాయకత్వాన్ని పెంచామని చెప్పారు. ప్రస్తుతం ఉన్నత పదవుల్లో కూడా మహిళలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ పరిణామాలు దేశ ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూరుస్తాయని అన్నారు.

మహిళల ఆలోచనలకు, ఆశయాలకు కొత్త దిశ ఇవ్వడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సమసమాజ నిర్మాణానికి ఇది బలమైన పునాది అవుతుందని చెప్పారు. మహిళలు రాజకీయాల్లో మరింత చురుకుగా పాల్గొనడం వల్ల నిర్ణయాల్లో సమతుల్యత పెరుగుతుందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా నిలవనుంది. దీని అమలు ద్వారా మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం లభించనుంది. అన్ని పార్టీలు కలిసి ఈ నిర్ణయాన్ని అమలు చేస్తే, భారత ప్రజాస్వామ్యం మరింత బలపడే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు..

- **ప్రస్తుత రాజకీయ పరిణామాలపై స్పందన**
- **వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ లేదని ధీమా**
- **ప్రజల మద్దతు తమకే ఉంటుందని విశ్వాసం**
- **రాజకీయ కార్యక్రమాలను గౌరవిస్తామని స్పష్టం**
- **టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**నిజామాబాద్, (డిడి9 వార్త):**

నిజామాబాద్ మీడియా సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు పార్టీ స్థాపించినా, పాదయాత్ర చేసినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టే పాదయాత్రను తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రతి రాజకీయ కార్యక్రమాన్ని ఆదరిస్తామన్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పోటీ లేదు అని మహేష్ కుమార్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చినా, కొత్త పేర్లతో వచ్చినా వచ్చే ఎన్నికల్లో అధికారం మాత్రం కాంగ్రెస్‌దే అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోటీ చేసినా ప్రజలు తమ వెంటనే ఉంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తమకు గట్టి పోటీదారులే లేరన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ కాలంలో రాష్ట్రంలో విధ్వంసకర పరిస్థితులు నెలకొన్నాయని, ముఖ్యంగా సింగరేణిలో జరిగిన ఒప్పందాలు అన్నీ గత ప్రభుత్వ కాలంలోనే జరిగాయని పేర్కొన్నారు. సింగరేణిలో జరిగిన అవినీతిని కార్మికులు ఎప్పటికీ మరిచిపోరని మహేష్ గౌడ్ చెప్పుకొచ్చారు.

బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో మళ్లీ పునరుజ్జీవం పొందే అవకాశం లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. కల్వకుంట్ల కవితకు ఫండింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదన్నారు. పోచారం చేసిన వ్యాఖ్యలపై కూడా ఆయన స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని, కొన్ని ఆర్థిక ఇబ్బందులు ఉండటం సహజమని తెలిపారు. పోచారం పెద్ద మనసుతో పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రతినెలా సుమారు 7 వేల కోట్ల రూపాయల అప్పులు కాంగ్రెస్ చెల్లిస్తోందని, అయినప్పటికీ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

# నూతన చలివేంద్రం ప్రారంభం

**డిడి9 వార్త గుడిహత్నూర్**

గుడిహత్నూర్ మండలం, తోషం గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సేడ్మాకి పద్మ ఘనంగా ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగిస్తామని సర్పంచ్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్, పంచాయతీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షైనాజ్ అలీమ్ ఖాన్, సేడ్మకి భీమ్రావు, సత్యన్న, గోద్రూ, చంద్ర కాంత్, బెజ్జూర్ సెట్, ఎస్కే జలీల్, కరోబరి భగవండ్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇరాన్‌పై ట్రంప్ కఠిన హెచ్చరికలు

- హర్మూజ్ జలసంధి దిగ్బంధం
- మరింత పెరుగుతున్న ఉద్రిక్తతలు
- ఫలించని ఇస్లామాబాద్ చర్చలు
- ఇరాన్‌పై ట్రంప్ నిర్లక్ష్య వ్యాఖ్యలు
- సైనికంగా బలహీనపడిందని విమర్శ
- హర్మూజ్ జలసంధిపై పెరిగిన వివాదం
- అణ్వాయుధాలపై కఠిన హెచ్చరిక
- జలసంధి దిగ్బంధంపై అమెరికా నిర్ణయం
- చమురు రవాణాపై కొత్త ఆంక్షలు
- భవిష్యత్తులో మరింత కఠిన చర్యల సంకేతాలు



**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు అంతర్జాతీయ స్థాయిలో చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్లామాబాద్‌లో జరిగిన కీలక చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగినట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడిన మాటలు పరిస్థితి ఎంత తీవ్రంగా మారిందో సూచిస్తున్నాయి. వాషింగ్టన్ డీసీ సమీపంలోని జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద మీడియాతో మాట్లాడిన ట్రంప్, ఇరాన్ మళ్లీ చర్చలకు వస్తుందా అనే ప్రశ్నకు పెద్దగా ఆసక్తి చూపలేదు. 'వచ్చినా సరే, రాకపోయినా సరే పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా వైఖరిలో మార్పు లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇరాన్ ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిలో ఉందని, ఆ దేశ పరిస్థితి దయనీయంగా మారిందని ట్రంప్ పేర్కొన్నారు.

గత కొంతకాలంగా అమెరికా చేపట్టిన సైనిక చర్యలు ఇరాన్‌పై ప్రభావం చూపినట్లు ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని చెప్పారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు దాదాపు 21 గంటల పాటు సాగినా, ఎటువంటి ఒప్పందానికి రాలేకపోయాయని వెల్లడించారు. ఈ చర్చల ద్వారా ఇరాన్ అసలు వైఖరి ఏమిటో పూర్తిగా అర్థమైందని ఆయన అభిప్రాయపడ్డారు. హర్మూజ్ జలసంధి అంశంపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కీలక సముద్ర మార్గాన్ని తెరిచి ఉంచుతామని ఇరాన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే ఈ మార్గం విషయంలో ఇరాన్ వ్యవహరిస్తున్న తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు. 'వారు చెప్పిన మాటలు నిలబెట్టుకోలేదు' అంటూ అసహనం వ్యక్తం చేశారు.

ఇరాన్ అణ్వాయుధాలపై కూడా ట్రంప్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్ అణ్వాయుధాలను పొందనీయమని ఆయన తేల్చి చెప్పారు. ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలు చేసినా అమెరికా అడ్డుకుంటుందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచేలా ఉన్నాయి. ఇక హర్మూజ్ జలసంధిపై దిగ్బంధం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిన వెంటనే ఆ ప్రాంతంలో కఠిన తనిఖీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ముఖ్యంగా ఇరాన్ చమురు ఎగుమతులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమెరికా నౌకాదళం ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించనుందని వెల్లడించారు.

ఇతర దేశాలు కూడా అమెరికా చర్యలకు మద్దతు ఇస్తున్నాయని ట్రంప్ తెలిపారు. జలసంధి ద్వారా ప్రయాణించే నౌకలను తనిఖీ చేసి, అవసరమైతే వాటిని నిలిపివేయడానికైనా వెనుకాడబోమని సంకేతాలు ఇచ్చారు. ఇరాన్ చమురు సరఫరాను పూర్తిగా నిలిపివేయడానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇరాన్ ఈ దిగ్బంధాన్ని తప్పించుకునేందుకు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు ట్రంప్ ఆరోపించారు. కొన్ని నౌకలు హర్మూజ్ జలసంధిని దాటకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా చమురు రవాణా చేస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని కూడా సమీప భవిష్యత్తులో నియంత్రణలోకి తీసుకొస్తామని చెప్పారు.

ఇక అమెరికా ప్రభుత్వం ఇరాన్‌పై మరింత కఠిన చర్యలకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అవసరమైతే పరిమిత స్థాయిలో వైమానిక దాడులు చేపట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తీసుకున్న చర్యలకు తోడు మరిన్ని నిర్ణయాలు వచ్చే అవకాశముందని అధికార వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. చర్చలు విఫలం కావడం, జలసంధి దిగ్బంధం, సైనిక చర్యల హెచ్చరికలు——all కలిపి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలకు దారి తీస్తున్నాయి. ఈ పరిణామాలు భవిష్యత్తులో ఎలా మారతాయన్నది ఇప్పుడు అంతర్జాతీయ సమాజం దృష్టిలో కీలకంగా మారింది.

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**డిడి9 వార్త గుడిహత్నూర్, ఏప్రిల్ 13**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. గత నెల ప్రారంభమైన ఈ పరీక్షలు ఈరోజుతో పూర్తయ్యాయి. మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, కఠిన పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని కాపీచేసే అవకాశాలు లేకుండా పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొన్న ఇన్విజిలేటర్లు, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడం విశేషం.

పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. కొంతమంది విద్యార్థులు తమ పరీక్షలు సంతృప్తికరంగా రాశామని తెలిపారు. ఇక ఫలితాల కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# ఈ ప్రభుత్వం రైతుల కోసమా.. దళారుల కోసమా?

**మొదటిపేజీ తరువాయి**




సందర్శించిన ఆయన రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కోటా పూర్తయ్యిందనే సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంపై అధికారులను నిలదీశారు.

కాంగ్రెస్ హయాంలో రైతులు తమ పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, కేరళ పర్యటనల్లో బిజీగా ఉంటూ గాలి మోటార్లలో తిరుగుతున్నారని, వారికి నేల మీద ఉన్న రైతుల బాధలు పట్టడం లేదని విమర్శించారు. సదాశివపేట మార్కెట్‌లో ఇప్పటికే కొన్న శనగలను కూడా, బిల్లులు కావడం లేదనే సాకుతో బస్తాలు ఖాళీ చేసి రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు.

రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 60 వేల క్వింటాళ్ల శనగలను వెంటనే రూ. 5,870 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రతి పంటకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు ఆ మాటను 'బోగస్' చేసిందని విమర్శించారు. కనీసం సన్న వడ్లకైనా బోనస్ ఇస్తారో లేదో స్పష్టం చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న, సన్ ఫ్లవర్ కొనుగోలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు పక్క రాష్ట్రాలకు వెళ్లి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు కనీసం 24 గంటల ఉచిత విద్యుత్ కూడా ఇవ్వడం లేదని, కేవలం 10 గంటల కరెంటుతో పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. "కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను కొనరు. ఈ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా?" అని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే ఢిల్లీ పర్యటనలు ఆపి, పంట కొనుగోళ్లపై

# కాళేశ్వరం పునరుద్ధరణకు అడుగులు

**మొదటిపేజీ తరువాయి**



పనులను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోంది. ముఖ్యంగా ఇటీవల వెలుగులోకి వచ్చిన నిర్మాణ లోపాల నేపథ్యంలో, మరమ్మతుల పనులను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు కర్నల్ పరీక్షిత్ మెహ్రా నాయకత్వంలో ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ పనుల పురోగతిని దగ్గరగా పరిశీలిస్తూ, అవసరమైన సూచనలు ఇవ్వనుంది. సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. స్టీరింగ్ కమిటీ వారానికి కనీసం రెండు సార్లు సమావేశమై పనుల పురోగతిని అంచనా వేయాలని తెలిపారు. అవసరమైతే తాను కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటానని చెప్పారు. రోజువారీ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని కూడా సూచించారు.

ముఖ్యంగా మేడిగడ్డ బ్యారేజీని కనీసం కొంత భాగం అయినా త్వరగా వినియోగంలోకి తేవాలని మంత్రి ఆదేశించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు నిర్ణీత గడువులో పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు పునరుద్ధరణలో సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ సంస్థలు గుర్తించిన లోపాలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. బ్యారేజీల నిర్మాణంలో ఫౌండేషన్, డిజైన్, అమలు వంటి అంశాల్లో లోపాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల పునరుద్ధరణ పనుల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2027, 2028 సంవత్సరాలను కీలకంగా తీసుకుని పనులు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

పునరుద్ధరణ పనులకు సంబంధించిన డిజైన్ల తయారీ బాధ్యతలను ప్రత్యేక సంస్థకు అప్పగించినట్లు మంత్రి తెలిపారు. ఈ డిజైన్లను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భూభౌతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని పరీక్షలను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని అన్నారు. బ్యారేజీల వద్ద 45 రోజులపాటు నిరంతర పరీక్షలు నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. నిర్మాణ సంస్థలు అక్కడే ఉండి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. అవసరమైన అన్ని సాంకేతిక వివరాలు సేకరించి, వాటి ఆధారంగా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియలో అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని స్పష్టం చేశారు.

ఇక సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో సాంకేతిక పరీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ పరీక్షలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నమూనాల సేకరణ, విశ్లేషణ వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన సమావేశంలో ప్రాజెక్టు పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. మూడు బ్యారేజీలను త్వరగా మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.

మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లర్ మాత్రమే కాకుండా మొత్తం బ్యారేజీ నిర్మాణాన్ని సమగ్రంగా పరిశీలించాలని ఇంజినీర్లు సూచించారు. దీనిపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రాజెక్టు భద్రతకు ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. సాంకేతిక నిపుణుల సహకారంతో, కఠిన పర్యవేక్షణలో పనులు కొనసా

# భారత్ మద్దతుకు ఇరాన్ కృతజ్ఞతలు

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించిన సంతాప సభలో ఈ విషయాలను ఇరాన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, మేధావులు పాల్గొనడం గమనార్హం. సభలో పాల్గొన్న ఇరాన్ సుప్రీం లీడర్ అధికారిక ప్రతినిధి అబ్దుల్ మజిద్ హకీమ్ ఇలాహి భారత్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యుద్ధ కాలంలో భారత్ చూపిన మానవీయతను తాము ఎప్పటికీ మర్చిపోలేమని ఆయన అన్నారు. న్యాయం కోసం నిలబడే విషయంలో భారతీయులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత్ సమతుల్య ధోరణి పాటించడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. భారత్‌తో తమకు ఉన్న స్నేహ సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంతాప సభలో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్‌ను ఘనంగా స్మరించారు. ఆయనను 'అమరవీరుడు'గా అభివర్ణిస్తూ, జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడిన నేతగా కొనియాడారు. సమాజంలో న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. ఆయన మరణం ఇరాన్ దేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి కూడా ఒక పెద్ద లోటని అభిప్రాయపడ్డారు. హోర్ముజ్ జలసంధిపై కూడా ఇరాన్ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ జలసంధి ఏ ఒక్క దేశానికి చెందినది కాదని, ప్రపంచ దేశాలందరికీ సంబంధించినదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంలో దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. ఈ మార్గాన్ని ఎవరూ తమ స్వంతంగా భావించకూడదని సూచించారు.

అమెరికా నుంచి వచ్చిన హెచ్చరికలపై కూడా ఆయన స్పందించారు. జలసంధిని మూసివేస్తామనే వ్యాఖ్యలు సరైనవి కావని చెప్పారు. తాము ఎలాంటి దేశానికి నష్టం కలిగించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. వాణిజ్య రవాణా సజావుగా కొనసాగాలని తమ అభిలాష అని తెలిపారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడేలా చర్యలు తీసుకోవడం తమ ఉద్దేశం కాదన్నారు. ఇరాన్‌కు రవాణా సుంకాలు చెల్లించే నౌకలపై చర్యలు తీసుకుంటామని అమెరికా చేసిన హెచ్చరికలను కూడా ఆయన తిరస్కరించారు. ఇలాంటి వ్యాఖ్యలు పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తాయని చెప్పారు. సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలకు ప్రధాన కారణం అమెరికా విధానాలేనని ఆరోపించారు.

ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ మరణించడం ఆ దేశ రాజకీయాల్లో పెద్ద మార్పుకు దారి తీసింది. దశాబ్దాలుగా దేశాన్ని నడిపించిన నాయకుడిని కోల్పోవడం ఇరాన్‌కు తీవ్రమైన దెబ్బగా మారింది. ఆయన మరణం తర్వాత పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. యుద్ధ వాతావరణం నెలకొనడంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇక భారత్ విషయానికి వస్తే, ఈ సంక్షోభ సమయంలో కూడా సమతుల్య విధానాన్ని అవలంబించింది. ఒకవైపు అంతర్జాతీయ సంబంధాలను కాపాడుకుంటూనే, మరోవైపు ఇరాన్‌తో ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యంగా చాబహార్ పోర్ట్ వంటి



ప్రాజెక్టులు భారత్‌కు కీలకంగా మారాయి. మధ్య ఆసియాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఇవి ఉపయోగపడుతున్నాయి.

ఇరాన్‌భారత్ మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు కూడా గట్టిగా ఉన్నాయి. భవిష్యత్తులో ఈ సంబంధాలు మరింత బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా భారత్ జాగ్రత్తగా అడుగులు వేస్తూ, రెండు పక్షాల మధ్య సమతుల్యతను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఇక ఇరాన్‌అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. జలసంధి విషయంలో వచ్చిన వివాదాలు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ

# తెలంగాణలో ముదురుతున్న ఎండలు

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో ఎండలు రోజు రోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనాలకు అనుగుణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఉదయం నుంచే మండే ఎండలతో బయటకు వెళ్లాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. రోడ్లపై రద్దీ తగ్గిపోగా, మధ్యాహ్నం సమయాల్లో వీధులు వెలవెలబోతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలకు వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేయడం ఆందోళన కలిగిస్తోంది.

రాబోయే ఏడు రోజుల పాటు ఎండ తీవ్రత అసాధారణంగా ఉండబోతోందని వాతావరణ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఉదయం చివరి గంటల నుంచి సాయంత్రం వరకు సూర్యుడి తాపం ఎక్కువగా ఉండబోతుందని తెలిపారు. ఈ సమయంలో అవసరం లేకుండా బయటకు రావడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తర తెలంగాణ, తూర్పు ప్రాంతాల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 42 నుండి 45 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. సాధారణ స్థాయికి మించి 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో వడదెబ్బ ప్రమాదం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావడం పూర్తిగా మానేయాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు ఈ సమయాల్లో ఇంట్లోనే ఉండటం మంచిదని చెబుతున్నారు. అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని, అలాగే ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు పరిసర జిల్లాల్లో కూడా ఉక్కపోత తీవ్రంగా పెరుగుతోంది. గాలిలో తేమ శాతం తగ్గిపోవడం వల్ల వేడి మరింతగా అనిపిస్తోంది. దీంతో ప్రజలు అలసట, తలనొప్పి, నీరసం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వడదెబ్బ తగిలే ప్రమాదం కూడా ఎక్కువగా ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఈ వారం రోజులు 'హీట్ ఇండెక్స్' అధికంగా ఉండబోతుందని నిపుణులు తెలిపారు. అంటే ఉష్ణోగ్రతతో పాటు గాలిలో తేమ ప్రభావం కూడా కలిసివచ్చి శరీరంపై వేడి మరింతగా పడుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్, చర్మ సమస్యలు, రక్తపోటు మార్పులు వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని అధికారులు సూచిస్తున్నారు. రోజుకు ఎక్కువసార్లు నీరు తాగడం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, సన్‌గ్లాసెస్ వంటివి ఉపయోగించడం వల్ల కొంత రక్షణ లభిస్తుంది. రైతులు, కూలీలు వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం త్వరగా లేదా సాయంత్రం తర్వాత పనులు పూర్తి చేసుకోవాలని, మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవాలని చెబుతున్నారు. అలాగే, తగినంత నీరు దగ్గర ఉంచుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత మరికొన్ని రోజులు కొనసాగనుంది. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం

# కాలిపోయిన మక్క పంట రైతులను పరామర్శించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- **రైతుకు ధైర్యం కల్పించిన ఎమ్మెల్యే**
- **రూ. 25 వేలు తక్షణ సహాయం అందజేత**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 13(డి డి 9వార్త ):-**




బోథ్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన జాదవ్ లవకుష్ గారి 2.5 ఎకరాలలో మరియు జాదవ్ సోవాన్ సింగ్ గారు వేసి వేసిన మక్క పంట విద్యుత్ లైను షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన విషయం తెలుసుకున్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ఈరోజు పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... రెండు రైతులు మొత్తం 4 ఎకరాల్లో వేసిన మొత్తం మక్క పంట కాలిపోవడం మరియు మొత్తం పైపులు సైతం కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులు జాదవ్ అనిత రూ. 10,000/ జాదవ్ గమ బాయి రూ. 10,000/ జాదవ్ సవన్ సింగ్ రూ. 5,000/ తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. రైతులు అధైర్యపడొద్దని తప్పకుండా ప్రభుత్వం తరపున నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. తక్షణమే చరవాణిలో విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడి వారి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవి, రవీందర్, అంబాజి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, సాగర్ రెడ్డి, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.



# బీర్కూర్ ఎస్సై రాములు ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

**బీర్కూర్, ఏప్రిల్ 13(డిడి9 వార్త):**

బీర్కూర్ పోలీస్ స్టేషన్‌కు కొత్తగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ రాములు ని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పోలీసు శాఖలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం చేయాలని నాయకులు ఆకాంక్షించారు. అలాగే ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నాగెళ్ళ సాయికిరణ్, మండల ఉపాధ్యక్షులు చేపూరి హనుమాన్లు, వడ్ల బసవరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు బీరుగొండ సాయిబాబా, పండరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






# కనుగుట్ట లో మొక్క జొన్న కొనుగోళ్ళ కేంద్రం ఏర్పాటు చేయండి..

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 13(డి డి 9వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి లో మార్క్ ఫెడ్ అధికారి ప్రేంసింగ్ గారికి కనుగుట్ట గ్రామంలో మొక్క జొన్నసాగు ఎక్కువగా ఉంటుది కావున కనుగుట్ట గ్రామంలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు మునిగెల రమణ,నవ్వ శ్రీనివాస్, కుమ్మరి మల్లయ్య, బొడ్డు రాజు, ముండాల రాజేందర్,కుమ్మరి సుదర్శన్,నవ్వ గంగయ్య, మునిగెల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# నిరుపేదల ఇళ్ల స్థలాల హామీని నెరవేర్చాలి

- **కలెక్టరేట్ ఎదుట ఏఐకేఎంఎస్ డిమాండ్**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**

మాక్లూర్ మండలం ఓడ్యాట్ పల్లి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుద్దు గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన బాధితులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. ఓడ్యాట్ పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 40లో సుమారు 19 మంది ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 2020లో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని గుర్తు చేశారు. గతంలో బాధితులు సదరు స్థలంలో గుడిసెలు వేసుకోగా, అప్పట్లో రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పట్టాలు ఇప్పిస్తామని నాడు అధికారులు ఇచ్చిన హామీలు నేటికీ కాగితాలకే పరిమితం కావడం సిగ్గుచేటని విమర్శించారు. ఏళ్లు గడుస్తున్నా బాధితులకు న్యాయం జరగకపోవడంతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి భూమి లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. వినతిపత్రం అందుకున్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 19 మంది బాధితులు పాల్గొన్నారు.




# సోనాల బాలికలు సరస్వతి పుత్రికలు..

- **చదవడానికి పేదరికం అడ్డురాదు...**
- **బీడీ కార్మికుల పిల్లలకు ఉన్నత మార్కులు...**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 11(డి డి 9వార్త ):-**

నిన్న వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సోనాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరచడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది. డిసిసి కార్యదర్శులు లోలపు పోశెట్టి చౌహాన్ హరి సింగ్ మాట్లాడుతూ సోనాల మండల కేంద్రం చెందిన ద్వితీయ సంవత్సరంలో 1000 గాను 990 సాధించిన మల్యాల పావని, అదేవిధంగా గాండ్ల శ్రీ వర్షిని మొదటి సంవత్సరంలో 440 గాను 437 మార్కులు సాధించి తల్లి దండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తేవడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోథ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జుంగాల భోజన్న,రామాయి .రాము బాసెట్టి. సుదర్శన్ , రాము తుల. అజయ్ కుమార్, మునేశ్వర్ సోమన్న, భీంరావు పాటిల్, చిలుకూరి నరేందర్, జి .భోజరాజు, రాజారాం, వెంకటరమణ మరియు తల్లిదండ్రులు



# రూ. 50 లక్షలతో మార్కండేయ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన .బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 13 (డి డి 09వార్త ):-**

బోథ్ మండల కేంద్రంలో గల 70 సంవత్సరాల పురాతనమైన మార్కండేయ నూతన ఆలయ నిర్మాణనికి ఈరోజు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.బోథ్ ఎమ్మెల్యే . హాజరయి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దేవుడి కల్పించిన వరమని అన్నారు. ఆ మార్కండేయుడే తన గుడి నిర్మాణానికి నా ద్వారా మోక్షం కల్పించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి,బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ, ఉప సర్పంచ్ విజయలక్ష్మి,నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, సాగర్ రెడ్డి, గంగమల్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఫంక్షన్ హాల్‌లో పేకాట స్థావరంపై దాడి

- **ఆరుగురి అరెస్టు, రూ.1.17 లక్షల నగదు స్వాధీనం**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**



ఆర్మూర్ పట్టణంలోని పేర్కిట్ శివారులో గల తిరుమల గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు మెరుపు దాడి చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ మస్తాన్ వలీ పర్యవేక్షణలో సోమవారం ఈ దాడులు నిర్వహించారు. ఫంక్షన్ హాల్‌లో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి రూ. 1,17,940 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మూడు కార్లు, ఆరు సెల్‌ఫోన్లను కూడా సీజ్ చేశారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. జిల్లాలో జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# ఉపాధి హామీ (MGNREGS) పనుల పరిశీలన




నిగిని గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించడం జరిగింది. కూలీలు ఉదయం 6 గంటలలోపు పనులకు హాజరై మొదటి ఫోటో ద్వారా హాజరు వేయించుకోవాలని అనంతరం నాలుగు గంటల పని పూర్తయిన తర్వాత 10 గంటల లోపు రెండవ ఫోటో నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. పనులు నాణ్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఉపాధి హామీ (MGNREGS) పనుల పరిశీలనలో భాగంగా అధికారులు కూలీల హాజరు (ముఖ గుర్తింపు), పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాల కల్పనను తనిఖీ చేస్తారు. మొబైల్ యాప్ ద్వారా కూలీల ముఖ గుర్తింపు (Face Recognition) హాజరును తనిఖీ చేస్తారు.ఎండ తీవ్రతను బట్టి, కూలీలకు నీడ, తాగునీరు, మరియు ప్రథమ చికిత్స కిట్లు ఉన్నాయో లేదో చూస్తారు.పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో Apo జగ్దేరావు, TA నవీన్, fa సుదర్శన్ , mateలు పాల్గొన్నారు. పరిశీలిస్తాయి.



# నిబంధనలు పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం

- **కోవిడ్ మరణాల కంటే రోడ్డు ప్రమాద మరణాలే ఎక్కువ**
- **నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఏప్రిల్ 13 నుండి 18 వరకు సాగే ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా నిజామాబాద్ టౌన్6 పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల తీవ్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది జిల్లాలో 302 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని, కోవిడ్ సమయంలో జరిగిన మరణాల కంటే ఇది ఎంతో ఎక్కువని గణాంకాలతో వివరించారు. హత్య కేసుల్లో 40 మంది మృతి చెందితే, కేవలం నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల అంతకు ఏడు రెట్లు ఎక్కువ మంది బలవుతున్నారని పేర్కొన్నారు. అతివేగం, మద్యం మత్తులో వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడటం వంటి చిన్నపాటి తప్పులు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిలిస్తున్నాయని సీపీ హితవు పలికారు. గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందని, రోడ్డు భద్రతపై అవగాహన కూడా గ్రామాల నుంచే మొదలవ్వాలని పిలుపునిచ్చారు. శాస్త్రి నగర్ గ్రామంలో ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే, వారిని ఐపీఎల్ మ్యాచ్ వీక్షించడానికి ఉచితంగా పంపిస్తామని ఈ సందర్భంగా బంపర్ ఆఫర్ ప్రకటించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనల పోస్టర్లను విడుదల చేసి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు రాజా వెంకటరెడ్డి, మస్తాన్ అలీ, సురేష్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సర్పంచ్ నరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సేవ.. మానవత్వానికి నిదర్శనం

- **అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ చేసిన సీపీ సాయి చైతన్య**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**

సమాజంలో అనాథ వృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారిని ఆదుకోవడంలోనే అసలైన మానవత్వం ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. సోమవారం టౌన్6 పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి నగర్‌లో ఉన్న నిర్మల్ భవన్ అనాథాశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధులతో సీపీ ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆరోగ్య పరిస్థితిని, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వయసు పైబడిన వారు అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు మనం చేసే చిన్న సహాయం కూడా వారికి కొండంత అండనిస్తుందని తెలిపారు. సేవాభావం ఉన్న ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ వలీ, రూరల్ సీఐ సతీష్ కుమార్, సిస్టర్ రోసుమ్మ, సర్పంచ్ నరాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై విస్తృత సమీక్ష

- **జూన్‌లోపు పూర్తి చేయాలని ఆదేశం - పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**బాన్సువాడ, ఏప్రిల్ 13(డిడి9 వార్త):**

బాన్సువాడ పట్టణంలోని తన నివాసంలో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా హాజరయ్యారు. సమావేశంలో మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని అధికారుల నుంచి పోచారం శ్రీనివాసరెడ్డి వివరంగా ఆరా తీశారు. పనుల వేగం తక్కువగా ఉన్న గ్రామాలు, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలు, బిల్లుల చెల్లింపుల స్థితి, నిర్మాణ నాణ్యత వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో ఎన్ని ఇళ్లు మంజూరు అయ్యాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి అనే అంశాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ కలను నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిర్మాణ పనులు ఎక్కడైనా నెమ్మదిగా జరుగుతున్నట్లయితే, అక్కడ లబ్ధిదారులతో నేరుగా సమావేశాలు నిర్వహించి సమస్యలను గుర్తించి, వాటిని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. తక్కువ నాణ్యతతో నిర్మాణం జరిగితే భవిష్యత్తులో లబ్ధిదారులు ఇబ్బందులు పడే అవకాశముందని పేర్కొన్నారు.అందువల్ల ప్రతి దశలో ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, అవసరమైతే ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే, బిల్లుల చెల్లింపుల విషయంలో ఆలస్యం చోటుచేసుకోకుండా చూడాలని, లబ్ధిదారులకు సమయానికి నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మాణ దశల ప్రకారం చెల్లింపులు పారదర్శకంగా, వేగంగా జరగాలని ఆయన పేర్కొన్నారు.జూన్ నెలాఖరు నాటికి అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి, లబ్ధిదారులచే వెంటనే గృహప్రవేశాలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను మండలాల వారీగా సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు.ఇప్పటికీ ఇళ్లు మంజూరు అయ్యి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించి నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. అవసరమైతే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పథకం ప్రయోజనాలను వివరించాలని సూచించారు.ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని అధికారులు సమన్వయంతో పని చేస్తే లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి కూడా అధికారులకు మార్గదర్శకాలు అందిస్తూ, సమయపాలనతో పనులు పూర్తి చేయాలని సూచించారు.మొత్తానికి, ఈ సమీక్ష సమావేశం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పేదల గృహ కల సాకారం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.







# నిజామాబాద్‌లో ఏసీబీ నూతన కార్యాలయం ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్‌లో గల పాత ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన అవినీతి నిరోధక శాఖ నూతన కార్యాలయాన్ని సోమవారం జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రారంభించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని ప్రజలకు ఏసీబీ సేవలు మరింత చేరువయ్యేలా ఈ కార్యాలయం పనిచేయనుంది. ఈ సందర్భంగా ఏసీబీ వెస్ట్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ డి. కమలాకర్ రెడ్డి, నిజామాబాద్ రేంజ్ డీఎస్పీ జి. శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ అధికారులను సంప్రదించాలని కోరారు. అవినీతిపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబరు 1064 తో పాటు, డీఎస్పీ 9154388950, ఇన్‌స్పెక్టర్ల 91543 88923, 9154388951 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు ఎం. వేణుకుమార్, జి. నగేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలకు రక్షణ కవచం.. హెచ్‌పీవీ టీకా

- **గర్భాశయ క్యాన్సర్ నివారణకు ముందస్తు చర్యలు**
- **కీటక జనిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేస్తూ, ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశానికి, వారి ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించి, వివిధ శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ సమావేశంలో చర్చించిన అంశాలను, భవిష్యత్తు కార్యాచరణను సుదీర్ఘంగా వివరించారు. ప్రధానంగా మహిళల ఆరోగ్యానికి భరోసా కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకాల కార్యక్రమంపై ఈ సమావేశంలో ప్రత్యేక దృష్టి సారించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనేది మహిళల్లో ప్రాణాంతకంగా మారుతున్న తరుణంలో దానిని ముందస్తుగా అడ్డుకునేందుకు 14 ఏళ్ల బాలికలకు ఈ టీకా అందించడం అత్యంత ఆవశ్యకమని అధికారులు స్పష్టం చేశారు. 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15వ ఏట అడుగుపెట్టని బాలికలే ఈ టీకాకు అర్హులని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అర్హులైన ప్రతి బాలికకు ఈ టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు విద్యాశాఖ, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి ప్రత్యేక సమన్వయ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణపై రెండో విడత చర్చ సాగింది. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు వంటి వ్యాధులు జిల్లాలో ప్రబలకుండా ఉండాలంటే ముందస్తు జాగ్రత్తలే ఏకైక మార్గమని డాక్టర్ రాజశ్రీ పేర్కొన్నారు. ఇందుకోసం మున్సిపల్ కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలు సమన్వయంతో పనిచేస్తూ మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నిల్వ నీటిలో దోమల లార్వా పెరగకుండా యాంటీ లార్వా స్ప్రే చేయాలని సూచించారు. తాగునీటి పైపుల లీకేజీలు లేకుండా చూడటం, నల్లాల వద్ద నీరు నిల్వ ఉండకుండా క్లోరినేషన్ వంటి చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, వసతి గృహాలు మరియు పాఠశాలల్లో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని, ఇందుకోసం మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు విద్యాశాఖ క్రియాశీలక పాత్ర పోషించాలని సమావేశం నిర్ణయించింది. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఈ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సామాజిక మాధ్యమాలను విరివిగా ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా ప్రతి ఇంటికీ ఈ సందేశాన్ని తీసుకెళ్లాలని డీఆర్డీఏ అధికారులను కోరారు. మరోవైపు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన చర్యలను కూడా అధికారులు వివరించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేశామని, ఎటువంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని డీఎంహెచ్ఓ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జెడ్పీ సీఈఓ సాయ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావుతో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.



# డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదు : టీవీఏఈ జేఏసీ

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల జేఏసీ చేపట్టిన సమ్మె సోమవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్ సర్కిల్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ నిరసనలో డిచ్‌పల్లి, నిజామాబాద్ డివిజన్లతో పాటు ట్రాన్స్‌కోకు చెందిన వందలాది మంది ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు. ఒకే సంస్థలో అందరికీ ఒకే నిబంధనలు వర్తింపజేయాలని, విద్యార్హతను బట్టి కన్వర్షన్ ప్రక్రియ చేపట్టాలని వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ నల్లూరి నరేష్, కంపెనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్టు గంగాధర్ మాట్లాడుతూ.. పీస్ రేట్ వర్కర్లు, అన్‌మండ్ వర్కర్లు, మీటర్ రీడర్లను ఆర్టిజన్లుగా సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబరు 11 ప్రకారం వారికి ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలతో పాటు కనీస వేతనాన్ని ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం, విద్యుత్ సంస్థ యాజమాన్యం స్పందించి తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కోకన్వీనర్ అడ్ల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీ జాదవ్, వైస్ ఛైర్మన్ సబ్బని నవీన్, ట్రాన్స్‌కో నేతలు సంతోష్, రవి, కార్మికులు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి ఆర్థిక సాయం

**నిజామాబాద్ పోతంగల్**
**ఏప్రిల్ 13 (డిడి9 వార్త):**

నిజామాబాద్ పోతంగల్ మండలంలోని చైతన్య గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం చేతన్ నగర్ గ్రామానికి చెందిన శ్రీ యోగాజి గత మూడు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తము ప్రభుత్వ ఆసుపత్రిలో చేరినారు వారికి సరిగా వైద్యం అందక ఆరోగ్యం మరింత క్షమించి కాలు వేలు తీయబడ్డాయి ఆర్థికంగా పరిస్థితి బాగా లేక ప్రైవేట్ ఆస్పత్రుల్లో ట్రీట్మెంట్ చేయించలేక సరైన మందులు అందక ఇంటి వద్దనే ఉన్నారు అక్కడి సర్పంచ్ గారు ఇట్టి విషయం శ్రీ డాక్టర్ ఎంఏ హకీం గారికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి యోగాజి ఇంటికి వెళ్లి తగిన ఆర్థిక సాయం అందించడం అయినది అందుకు వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సర్పంచ్ కాంత సునీల్ గారు డాక్టర్ ఎంఏ హకీం గారికి చాలా చాలా ధన్యవాదాలు తెలిపినారు. వీరి తోపాటు జల్లపల్లి ఫారం మాజీ సర్పంచ్ షేరు హంగర్గ ఫారం మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లింగాపూర్‌లో ధాన్యపు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా, ఏప్రిల్ 13(డీడీ9 వార్త):**


రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని భీంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొదిరె నాగమణి స్వామి కోరారు. సోమవారం భీంగల్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ప్రాపాల సరస్వతి, ఉపసర్పంచ్ కనక మురళిలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకే ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని సర్పంచ్, ఉపసర్పంచులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పర్శ అనంత రావు, తోట సతీష్, సందీప్, గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# సుద్దులం గ్రామం లో పశువులకు ఉచిత టీకాలు పంపిణీ

**నిజామాబాద్ కోటగిరి మార్చ్ 13:(డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని సుద్దూలం గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పశు వైద్య పశు సంవర్ధక కోటగిరి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి మీనా జగన్నాథ్ అధ్యక్షతన గ్రామంలో పశువులకు గాలి కుంట వ్యాధి నిరోధక ఉచిత టీకాలను పంపిణీ చేశారు.ఆవు,గేదె జాతి 3 నెలల పై బడిన పశువులకు 102 అవు గేదెలను ఉచిత టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి మీనా జగన్నాథ్ రావ్,పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్,సిబ్బంది సుధీర్ గౌడ్,అటెండర్లు భూమేష్,సతీశ్,గోపాల మిత్ర రాము ఇంకా పశు పెంపకందార్లు పాల్గొన్నారు.





## నటిగా మారాకే మనుషులతో మాట్లాడటం నేర్చుకున్నాను..

బాలీవుడ్ నటి తారా సుతారియా తన వ్యక్తిగత జీవితం, తన కవల సోదరి పియా సుతారియాతో ఉన్న అనుబంధం గురించి సంచలన విషయాలను పంచుకున్నారు. రియా చక్రవర్తి నిర్వహిస్తున్న 'చాప్టర్ 2' పాడ్‌కాస్ట్‌లో అతిథిగా పాల్గొన్న తార, గ్లామర్ ప్రపంచానికి దూరంగా తన అసలు వ్యక్తిత్వం ఎలా ఉంటుందో వివరించారు. తార సుతారియా తన సోదరి పియా గురించి మాట్లాడుతూ.. "పియా, నేను కవలలమే అయినప్పటికీ మా ఇద్దరి రూపురేఖలు, ఆలోచనలు చాలా భిన్నంగా ఉంటాయి. పియా చాలా కాన్ఫిడెంట్‌గా ఉంటుంది. చిన్నప్పుడు నేను చాలా సిగ్గుపడేదాన్ని, అందుకే ఎప్పుడూ తన వెనుక దాక్కోవడానికి ప్రయత్నించేదాన్ని. పియా పక్కన ఉంటేనే నాకు ధైర్యంగా ఉండేది" అని తెలిపారు.

తమ స్కూల్ రోజుల్లోని ఒక చేదు అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ.. "మేము నాలుగో తరగతి వరకు ఒకే సెక్షన్‌లో ఉన్నాం. ఆ తర్వాత టీచర్లు మమ్మల్ని వేరు చేయాలని నిర్ణయించుకున్నప్పుడు నేను కుంగిపోయాను. పియా లేకపోతే నాకు గుర్తింపే లేదని భావించి రోజులు తరబడి ఏడ్చాను" అని ఎమోషనల్ అయ్యారు. నటిగా మారిన తర్వాతే తాను మనుషులతో మాట్లాడటం నేర్చుకున్నానని ఆమె ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఇక సినిమాల విషయానికి వస్తే, తారా సుతారియా ప్రస్తుతం కన్నడ రాకింగ్ స్టార్ యష్ సరసన 'టాక్సిక్' అనే భారీ పాన్-ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్‌లో తార ఒక కీలక పాత్రలో కనిపించనుంది. జూన్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా కోసం తారా ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నట్లు తెలిపింది.

## రెహమాన్ కష్టం.. 'పెద్ది'కి భారీ బలం కాబోతుందా?





ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తన సంగీతంతో కోట్లాది మంది శ్రోతలను ఆకట్టుకున్న ఆయన, ఎన్నో సినిమాల విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించారు. రెహమాన్ భారతదేశవ్యాప్తంగా ఎక్కువగా హిందీ, తమిళ చిత్రాలకు సంగీతం అందించగా, తెలుగులో మాత్రం చాలా తక్కువ సినిమాలకే మ్యూజిక్ అందించారు. చాలామంది తెలుగు దర్శకులు కూడా రెహమాన్‌ను అంత సులభంగా సినిమాకు ఒప్పించలేరని, ఆయన ముందుగా కథ విని నచ్చితేనే సినిమా చేయడానికి ఒప్పుకుంటారని పలుమార్లు ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించిన సందర్భాలు ఉన్నాయి.

ఇక ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, బుచ్చిబాబు సనా దర్శకత్వంలో పెద్ది అనే చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఆయన ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడనే వార్త బయటకు వచ్చినప్పటి నుంచే ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఇప్పటివరకు విడుదలైన ఈ చిత్రంలోని రెండు పాటలు మంచి స్పందనను అందుకున్నాయి. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా అదే స్థాయిలో ఉండబోతుందనే సమాచారం రావడంతో ఈ మూవీపై అంచనాలు మరింతగా పెరిగాయి.

తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం రెహమాన్ ప్రత్యేకంగా 'పెద్ది ఆంథమ్' సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్ర ప్రీరిలీజ్ సమయానికి ఆ ఆంథమ్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. అది అద్భుతమైన రీతిలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే ఈ చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలకు ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ (ఆర్ఆర్) చేసి దర్శకుడు బుచ్చిబాబుకు వినిపించినట్లు, అవి నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నట్లు ఇండస్ట్రీ టాక్. ఇప్పటివరకు ఈ సినిమా మ్యూజిక్‌పై వస్తున్న అద్భుతమైన పాజిటివ్ ఫీడ్బ్యాక్ దృష్ట్యా, ఈ చిత్రం కోసం రెహమాన్ పడుతున్న కష్టం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రికార్డుల వేటలో త్రిప్తి.. తొలి ఇండియన్ నటిగా అరుదైన గౌరవం



బాలీవుడ్ యంగ్ బ్యూటీ త్రిప్తి డిమ్రి ఇప్పుడు కేవలం ఇండియాలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తోంది. 'యానిమల్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయిన ఈ భామ, ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని దక్కించుకుని సంచలన రికార్డు సృష్టించింది. ప్రపంచ ప్రసిద్ధ ఫ్యాషన్ బ్రాండ్ 'విక్టోరియా సీక్రెట్' గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా కేవలం విదేశీ మోడల్స్, హాలీవుడ్ స్టార్స్‌ను మాత్రమే తమ బ్రాండ్ అంబాసిడర్లుగా ఎంచుకునే ఈ సంస్థ, ఇప్పుడు తొలిసారిగా ఒక భారతీయ నటిని తమ అంబాసిడర్‌గా ఎంచుకుంది. ఆ అదృష్టం త్రిప్తి డిమ్రికి దక్కింది. ఫ్యాషన్ ప్రపంచంలోనే ఇది ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. ఇంటర్నేషనల్ లెవల్‌లో మన దేశానికి దక్కిన గొప్ప గౌరవంగా నెటిజన్లు భావిస్తున్నారు.

సినిమాల విషయానికొస్తే, త్రిప్తి క్రేజ్ మామూలుగా లేదు. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రాబోతున్న 'స్పిరిట్' చిత్రంలో త్రిప్తి హీరోయిన్‌గా ఎంపికైంది. నిజానికి ఈ పాత్ర కోసం మొదట దీపికా పదుకొణె పేరు వినిపించినప్పటికీ, చివరికి ఆ లక్కీ ఛాన్స్ త్రిప్తినే వరించడం విశేషం. సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటాయో మనకు తెలిసిందే, ఇప్పుడు ప్రభాస్ సరసన త్రిప్తిని చూడటానికి ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. గ్లోబల్ స్థాయిలో బ్రాండ్ అంబాసిడర్‌గా రికార్డు సృష్టించడమే కాకుండా, టాలీవుడ్‌లో ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ సరసన అవకాశం దక్కించుకోవడంతో సోషల్ మీడియాలో త్రిప్తి పేరు మారుమోగిపోతోంది.

## టాలీవుడ్‌ను ఏలేస్తున్న జాన్వీ కపూర్..

బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం టాలీవుడ్‌లో తిరుగులేని వేగంతో దూసుకుపోతోంది. ఎన్టీఆర్ సరసన 'దేవర' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అందాల భామ, తన గ్లామర్, నటనతో ఇక్కడి ప్రేక్షకులను కట్టిపడేసింది. ప్రస్తుతం రామ్ చరణ్ బుచ్చిబాబు కాంబోలో వస్తున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'లో హీరోయిన్‌గా నటిస్తూ బిజీగా ఉన్న జాన్వీ, ఇప్పుడు మరో క్రేజీ ఆఫర్‌ను దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో ఒక భారీ పాన్ ఇండియా మూవీ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. 'రాకా' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ మూవీలో జాన్వీ కపూర్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన వరుసగా అవకాశాలు దక్కించుకుంటూ జాన్వీ ఇక్కడి స్టార్ హీరోయిన్లకు గట్టి పోటీనిస్తోంది. దర్శకుడు అట్లీ తన సినిమాల్లో కథకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో, హీరోయిన్ల పాత్రలను కూడా అంతే పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తారు. 'రాకా' సినిమాలో ఏకంగా నలుగురు స్టార్ భామలకు చోటు ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రంలో మెయిన్ హీరోయిన్‌గా దీపికా నటిస్తుండగా.. మృణాల్ ఠాకూర్ , రష్మిక మందన్న, జానీ కీలక పాత్రలో కనిపించనున్నారట. సాధారణంగా పరభాషా హీరోయిన్లు ఒకటో రెండో సినిమాలు చేసి వెళ్ళిపోతుంటారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం టాలీవుడ్‌ను తన అడ్డాగా మార్చుకుంటోంది. వరుసగా ఎన్టీఆర్, రామ్ చరణ్, ఇప్పుడు అల్లు అర్జున్ వంటి టాప్ హీరోల సినిమాల్లో అవకాశాలు రావడం చూస్తుంటే, రాబోయే రోజుల్లో టాలీవుడ్ నంబర్ వన్ హీరోయిన్‌గా మారడం ఖాయమనిపిస్తోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందుతోంది.




## తమిళ బ్యానర్‌లో వరుణ్ కొత్త సినిమా



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ గత కొంతకాలంగా వరుస ఫ్లాప్‌లతో కాస్త డీలా పడిపోయాడు. ప్రస్తుతం ఈయన కొరియర్ కనకరాజు చిత్రంతో పాటు బరి అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌ల్లో పాల్గొంటూ బిజీగా ఉన్న ఈ నటుడు, చాలా సైలెంట్‌గా మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, వరుణ్ తేజ్ తాజాగా ఓ తమిళ బ్యానర్‌లో కొత్త తమిళ దర్శకుడితో తెలుగు, తమిళ భాషల్లో రూపొందబోయే చిత్రంలో నటించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నట్లు, అన్ని ఓకే అయితే తమిళ బ్యానర్‌లో డెబ్యూ డైరెక్టర్‌తో వరుణ్ తేజ్ తదుపరి సినిమా ఉండబోతున్నట్లు సమాచారం. ఇక కొరియర్ కనకరాజు చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మెర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే వరుణ్ తేజ్ నటిస్తున్న మరో చిత్రం బరికి యదు వంశీ దర్శకత్వం వహిస్తుండగా, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని వచ్చే సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.

## ఆయనకేం సంబంధం లేదు



'జన నాయగన్' మూవీ సీన్స్ లీక్‌కు కారణం ఎడిటర్ ప్రదీప్ ఇ. రాఘవ్ అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎడిటర్స్ యూనియన్ ఖండించింది. ఈ ఘటనతో ఆయనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టత ఇచ్చింది. "గ్రాఫిక్స్, సౌండ్ మిక్సింగ్‌ను మరింత మెరుగు పరిచేందుకు దర్శకుడు, నిర్మాతల అనుమతితోనే సినిమా కాపీని జనవరిలోనే ఓ స్టూడియోకి ప్రదీప్ పంపారు. ఒకవేళ ఆయన లీక్ చేయాలనుకుంటే ఎలాంటి వాటర్‌మార్క్ లేకుండానే చేసేవారు కదా" అని పేర్కొంది. మరోవైపు, ఈ కేసుపై దర్యాప్తు వేగవంతంగా జరుగుతోంది. సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే ఆరుగురిని అరెస్టు చేసింది. నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ నటించిన ఈ సినిమా లీక్ కావడంపై పలు వార్తలొస్తున్నాయి. ఇందులో రాజకీయం ప్రమేయం ఉందనేది కొందరి వాదన. తమ కుటుంబ సభ్యుల్లో ఒకరు లీక్ చేయించారన్న ప్రచారాన్ని ఉద్దేశిస్తూ విలేకరులు ఇటీవల ప్రశ్నించగా తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ స్పందించారు. ఇలాంటి వార్తలు తాను చదవలేదన్నారు. ఈ ఏడాది జనవరిలోనే విడుదల కావాల్సిన సినిమా సెన్సార్ సర్టిఫికెట్ జాప్యంతో వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొన్ని సన్నివేశాలు ఇటీవల లీక్ కావడంతో చిత్ర బృందం సహా సినీ పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేసింది.

## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల..



యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్తసినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి.

'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.